# దేశంలోనే అతిపెద్ద యూనియన్ టి యు డబ్ల్యూ జె ఐజేయు

**టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు చలసాని శ్రీనివాసరావు**



**సూర్యాపేట,రాజముద్ర న్యూస్:** దేశంలోనే అతిపెద్ద యూనియన్ అయిన టియూడబ్ల్యూజే (ఐజేయు) సభ్యత్వం సేకరణలో సూర్యాపేట జిల్లాను రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలపాలని టి యు డబ్ల్యూ జె (ఐజేయు) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు చలసాని శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మంగళ వారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆర్కే టవర్స్ చలసాని శ్రీనివాసరావు కార్యాలయం వద్ద టి యు డబ్ల్యూ జే (ఐజేయు) సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కృష్ణ బంటు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష కార్యద ర్శులు బత్తుల మల్లికార్జున్, రెబ్బ విజయకుమార్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన యూనియన్ సభ్యత్వ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి లాంఛనంగా సభ్యత్వ కార్యక్రమం ప్రారంభించి మాట్లాడారు. నిరంతరం జర్నలి స్టుల సమస్యలపై పోరాటం చేస్తూ, వారి సమస్యల పరిష్కా రాన్ని కృషి చేస్తున్న అతిపెద్ద యూనియన్ టియుడబ్ల్యు జె ఐజెయు అని వివరించారు. టియుడబ్ల్యూ ఐజెయు యూనియన్ కేవలం పత్రికా ప్రకటనలకు పరిమితం కాకుండా జర్నలిస్టుల పక్షం వహించి జర్నలిస్టుల పక్షపా తిగా, జర్నలిస్టుల సమస్యలపై పోరాటం చేస్తూ ప్రభుత్వానికి జర్నలిస్టులకు మధ్య వారధిగా ఉంటూ జర్నలిస్టులకు అండగా నిలుస్తున్న అసలైన యూనియన్ అని అన్నారు. ప్రెస్ అకాడమి చైర్మన్ గా యూనియన్ సలహాదారులు శ్రీనివాస్ రెడ్డిని మరొకసారి కొనసాగించడం పట్ల ప్రభు త్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మన యూనియన్ కు ప్రాధాన్యత ఇస్తున్నారని, యూనియన్ నాయకుల నుండి సలహాలు సూచనలు తీసుకుంటున్నారని అన్నారు. జర్నలి స్టులకు ఇండ్లు, ఇంటి స్థలాల విషయంలో జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కూడ కలిసి మాట్లాడడం జరిగిందని అన్నారు. సూర్యాపేట జిల్లాలో యూనియన్ ను బలోపేతం చేయడంపై దృష్టి సారించాలని ఆయన నాయ కులకు సూచించారు. జిల్లా ఎన్నికలు త్వరలో నిర్వహిస్తా మని చెప్పారు. ఈసారి జిల్లా అక్రిడిటేషన్ కమిటీలో టీయూడబ్ల్యూజే ఐజెయు కు చెందినవారు ఎక్కువగా ఉన్నారని వెల్లడించారు. అర్హతకలిగిన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్లు వచ్చే విధంగా కృషి చేస్తామని చెప్పారు. ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూనే దరఖాస్తు చేసుకున్న వారికి అక్రిడిటేషన్లు లు వచ్చే విధంగా కృషి చేస్తామ న్నారు. ఈ సందర్భంగా సోమవారం గుండెపోటుతో మర ణించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పబ్లిక్ రిలేషన్ అధికారి మారబోయిన మధుసూదన్ మృతిపట్ల విలేకరులు రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. పెద్ద ఎత్తున జర్నలిస్టు పాల్గొని యూనియన్ సభ్యత్వం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కృష్ణ బంటు,ఎల క్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బత్తుల మల్లికా ర్జున్,రెబ్బ విజయ్, సుంకర బోయిన వెంకటయ్య, తల్లాడ చందన్,వల్లపట్ల రవి, ఏబీఎన్ మల్లేష్,దేవరశెట్టి వేణుమా ధవ్,గుడిపూడి రామకృష్ణ,కొండ్లె కృష్ణయ్య, ఉయ్యాల నర్సయ్య,బిగ్ టీవీ రామకృష్ణ,రషీద్,తండు వెంకటేష్, కంచర్ల సురేందర్, రణబోతు శ్రీనివాస్ రెడ్డి, మల్లారెడ్డి, సాక్షి వేణు, నాగరాజు, మర్రెడ్డి, జహీర్,అహ్మద్ పాషా, యోయో టివి శంకర్,రవి యాదవ్,మేడిగ శ్రీనివాస్, జనార్దన్,సాయి,జనార్ధన్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలకు బ్లాక్ ఫిలిం ధరించడం నేరం

- డిసిపి రాహుల్ రెడ్డి, ఐపీఎస్ పర్యవేక్షణలో ప్రత్యేక డ్రైవ్
- కె.శివశంకర్,సిఐ, జవహర్ నగర్ ట్రాఫిక్




**జవహర్ నగర్,రాజముద్ర:** జవహర్ నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళ వారం వాహనాలకు బ్లాక్ ఫిలింను తొలగించే ప్రత్యేక కార్యక్రమం నిర్వహిం చారు. మల్కాజ్గిరి ట్రాఫిక్ జోన్ -1 పరిధిలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, ట్రాఫిక్ జోన్-1 డిసిపి రాహుల్ రెడ్డి, ఐపీఎస్ పర్యవేక్షణలో ప్రత్యేక డ్రైవ్ ని చేపట్టి వాహనాలకు ధరించుకున్నటువంటి టింటెడ్ గ్లాస్ లేదా బ్లాక్ ఫిల్మ్ ని తొలగించి కేసులు నమోదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ ఒక్క రోజే బ్లాక్ ఫిల్మ్ ధరించినటువంటి సుమారు 40 వాహనాల పై కేసులు నమోదు చేసి బ్లాక్ ఫిలింలను తొలగించడమైంది. అనంతరం సీఐ మాట్లాడుతూ.. దయచేసి ప్రజలకు విజ్ఞప్తి. ప్రజలందరూ వాహనాల లోపల కూర్చున్నవారు కనిపించే విధంగా పూర్తి విజిబిలిటీ ఉండే విధంగా వాహన యజ మానులు మెయింటైన్ చేయాలని, ఎండాకాలం కాబట్టి ప్రతి ఒక్కరు సన్సెట్ నుంచి ప్రొటెక్షన్ అని చెప్పి పరిమితికి మించి బ్లాక్ ఫిలిం వారి వాహనాల గ్లాసులకు ధరిస్తున్నారు. 30% కి మించి బ్లాక్ ఫిలిం వాడితే అది చట్టరీత్యా నేరం, చట్టవిరుద్ధం. ముఖ్యంగా ఈమధ్య కొత్తగా వచ్చిన తార్ వాహనాలు అలాగే ఖరీదైన వాహనాలకు పూర్తిగా బ్లాక్ కలర్ ధరిస్తు న్నారని, తద్వారా ఆయా వాహనాల్లో ఏవైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేసే అవకాశం ఉన్నందున ఎట్టి పరిస్థితుల్లో బ్లాక్ ఫిలిం వాడకూడదని సూచించారు. అలాగే మరి కొంతమంది అనధికారికంగా సైరన్లు వాడుతున్నారు. ఈ విషయంలో మా ట్రాఫిక్ పోలీసులు చాలా సీరియస్ గా తీసు కోవడమైనది. అనధికార వాహనాలకు కూడా ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ స్టిక్కర్లు అంటూ ధరించడం విరుద్ధం. కేవలం అంబులెన్స్, ఫైర్ వెహికల్, పోలీస్ వెహికల్, ఆర్టిఏ వెహికల్ తప్ప మిగతా ఏ వాహనాలకు కూడా సైరన్ ధరించే అధికారం లేదు. అలాంటి వాహనదారులపై కేసులు నమోదు చేసి కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, కనీస నియమ నిబంధనలు పాటించాలని వాహన యజమానులకు జవహర్ నగర్ ట్రాఫిక్ సిఐ కె.శివశంకర్ ఈ సందర్భంగా తెలిపారు.

## అధిక ఫీజుల వసూళ్లపై ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలెక్కడ..?

**రవి రాజ్ రాథోడ్,ఎన్‌బిఎంఐ మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షుడు**




**మేడ్చల్, రాజముద్ర:** తల్లిదండ్రుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తూ, మధ్యతరగతి, పేద కుటుంబాలను దోపిడీ చేస్తున్నాయని ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలపై తక్షణ చర్యలు తీసుకోవాలని మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ఎన్‌బిఎంఐ అధ్యక్షుడు రవి రాజ్ రాథోడ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. సాధారణ పౌరులపై ఆర్థిక భారం మోపడానికి 'స్కూల్ మాఫియా, కోచింగ్ మాఫియా, బుక్ మాఫియా' కలిసి పనిచేస్తున్నాయని ఆయన ఆరోపించారు. ఆయన ప్రకారం, ఒక విద్యార్థి ప్రవేశం పొందిన తర్వాత, వారు సాధారణంగా పది నుంచి పన్నెండేళ్లపాటు అదే సంస్థలో కొనసాగుతారు, అయినప్పటికీ ప్రతి ఏటా ప్రవేశ రుసుములు వసూలు చేస్తున్నారు. పాఠ్యపుస్తకాలను తరచుగా మార్చడాన్ని రాథోడ్ విమర్శించారు. కొత్త విద్యా విధానాలు కొన్ని సంవత్సరాలకు ఒకసారి మాత్రమే వస్తుండగా, పుస్తకాలను మాత్రం ఏటా మారుస్తున్నారని, దీంతో తల్లిదండ్రులు మరింత డబ్బు ఖర్చు చేయాల్సి వస్తోందని ఆయన అన్నారు. వ్యవస్థలో గందరగోళం కారణంగా (ఎన్‌సిఇఆర్‌టి) పుస్తకాలు కూడా తరచుగా సులభంగా అందుబాటులో ఉండటం లేదని, దీంతో తల్లిదండ్రులు ఖరీదైన ప్రైవేట్ ప్రచురణలను కొనుగోలు చేయాల్సి వస్తోందని ఆయన పేర్కొన్నారు. పుస్తకాల విక్రేతలు అధిక ధరలు వసూలు చేస్తున్నారని, పాఠశాలల యాజమాన్యాలు ప్రవేశ రుసుములు, నెలవారీ ట్యూషన్ ఫీజులు, ప్రత్యేక కార్యక్రమాల ఛార్జీల పేరుతో డబ్బు వసూలు చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. తప్పనిసరి యూనిఫాంలు, బూట్లు, సాక్సుల ద్వారా కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం పడుతోందని, వీటిని పాఠశాలలు సిఫార్సు చేసిన దుకాణాల నుంచే కొనాలని తల్లిదండ్రులను బలవంతం చేస్తున్నారని ఆయన అన్నారు.

**ప్రైవేట్ విద్యాసంస్థలు**

పెన్సిళ్లు, పెన్సిల్ బాక్సులు, లంచ్ బాక్సులు, వాటర్ బాటిళ్ల వంటి ప్రాథమిక వస్తువులను కూడా ఎంపిక చేసిన దుకాణాల నుంచి అధిక ధరలకు కొనుగోలు చేయాలని నిర్దేశిస్తున్నారని రాథోడ్ ఆరోపించారు. ప్రపంచంలో ఉన్న సమస్యలపై మాట్లాడే చాలా మంది భారతదేశంలో ఉమ్మడి విద్యా వ్యవస్థ ఆవశ్యకతపై మౌనం వహించడం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. నేపాల్, చైనా వంటి దేశాలు ఇప్పటికే ఉమ్మడి విద్యా వ్యవస్థలను అమలు చేశాయని, ప్రపంచవ్యాప్తంగా అనేక ఇతర దేశాలు కూడా ఇలాంటి నమూనాలనే అనుసరిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.

**భారతదేశంలో..**

రాజ్యాంగం పౌరులందరికీ సమానం అయినప్పుడు, చట్టం అందరికీ ఒకటే అయినప్పుడు, ఓటు హక్కులు అందరికీ సమానంగా ఉన్నప్పుడు, విద్య కూడా అందరికీ ఎందుకు సమానంగా ఉండకూడదని రాథోడ్ ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే భారతదేశం అంతటా ఉమ్మడి, సమాన విద్యా వ్యవస్థను అమలు చేయాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## విద్యార్థులు స్వీయ భద్రతపై అవగాహన కలిగి ఉండాలి




- సోషల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాలలో 'చైల్డ్ సేఫ్టీ' వారోత్సవాలు
- టీనేజ్ వయసులో ఆకర్షణలకు లోనుకావద్దు: నిపుణుల సూచన

**రాజముద్ర న్యూస్, మంచిర్యాల:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన 'చైల్డ్ సేఫ్టీ' వారోత్సవాలు జిల్లాలో రెండో రోజుకు చేరుకున్నాయి.
మంగళవారం స్థానిక సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు భద్రత, టీనేజ్ సమస్యలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంచిర్యాల పట్టణ డిప్యూటీ మేయర్ సల్ల రమ్య మహేష్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, పట్టణ సీఐ ప్రమోద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. టీనేజ్ వయసులో కలిగే ఆకర్షణలకు లోనుకాకుండా విద్యార్థులు తమ లక్ష్యంపై దృష్టి సారించాలని సూచించారు. సమాజంలో ఎదురయ్యే వివిధ భద్రతాపరమైన సవాళ్లు, స్వీయ రక్షణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఆపద సమయంలో పోలీసులను లేదా చైల్డ్ హెల్ప్‌లైన్‌ను ఆశ్రయించాలని తెలిపారు. విద్యార్థి దశ నుంచే చట్టాలపై కనీస అవగాహన పెంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ దామోదర్, మెడికల్ ఆఫీసర్ అశోక్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అనూష, ఐసీడీఎస్ సూపర్ వైజర్లు జ్యోతి, సరిత, చైల్డ్ హెల్ప్‌లైన్ కోఆర్డినేటర్ ప్రేమ్ కుమార్, కార్పొరేటర్ సత్యవతి, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**రాజముద్ర న్యూస్, శంకరపట్నం:** మండల కేంద్రానికి చెందిన పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు శ్రీనివాస్ తల్లి ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మంగళవారం పరామర్శించారు. కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పార్టీ తరపున అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆయన వెంట మాజీ జెడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోపగాని బసవయ్య గౌడ్, స్థానిక నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## జొన్నల కొనుగోలు సెంటర్లు పెంచండి

**జిల్లా కలెక్టర్ ని కలిసిన కాంగ్రెస్ పార్టీ బృందం**



**రాజముద్ర న్యూస్,బోథ్:** బోథ్ నియోజకవర్గ వ్యాప్తంగా జొన్నల కొనుగోలు సెంటర్లు పెంచి రైతులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ని కాంగ్రెస్ పార్టీ బృందం కలిసింది కనీసం ప్రతి మండలానికి రెండు సెంటర్ల చొప్పున ఏర్పాటు చేసి జొన్నలు కొనుగోలు తో పాటు తరలింపుకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భోడ్డు గంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్, మాజీ ఏఎంసి డైరెక్టర్ మహమ్మద్ అబ్రార్, సీనియర్ నాయకులు పన్నాల శమేందర్ రెడ్డి, కుమ్మరి పోశెట్టి తదితరులు పాల్గొన్నారు

## మొలంగూరులో రైతు ముంగిట్లోకి శాస్త్రవేత్తలు




**రాజముద్ర న్యూస్, శంకరపట్నం:** 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో 'రైతు ముంగిట్లోకి శాస్త్రవేత్తలు' కార్యక్రమాన్ని మొలంగూరు గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ తిరుపతి రైతులు ఆధునిక సాగు పద్ధతులు పాటిస్తూ రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, సేంద్రియ సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. సిఫారసు చేసిన వరి రకాలనే సాగు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్, ఉద్యాన అధికారిణి రవళి, కీర్తన, శాస్త్రవేత్తలు, ప్రజాప్రతినిధులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## గోవధను నిషేధించాలని వినతి



**రాజముద్ర న్యూస్, శంకరపట్నం:** శంకరపట్నం మండల కేంద్రంలో గోమాత సంరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తహసీల్దార్ సురేఖను రాష్ట్రీయ హిందూ పరిషత్ గోరక్ష విభాగం ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించాలని, గోవధను పూర్తిగా నిషేధించాలని ఈ సందర్భంగా కోరారు. గోమాతకు భారతీయ సంస్కృతిలో ప్రత్యేక స్థానం ఉందని, దాని సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ టీం సభ్యులు బొల్లం ఆంజనేయులు, సెక్రెటరీ సంపత్ గౌడ్, గొల్లపల్లి వెంకటేశం, గిడ్డిమారి నరసయ్య, బిజిలి సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాక్స్ కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన తహసీల్దార్ శ్రీకాంత్



**రాజముద్ర న్యూస్, బెజ్జంకి:** మండలంలోని తోటపల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ శ్రీకాంత్ పరిశీలించారు.డీసిఓ రాజు కుమార్ ఆదేశాల మేరకు కొనుగోలు కేంద్రంలో వసతులను పరిశీలించి రైతులు నాణ్యమైన ధాన్యన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దత్తు ధర పొందాలని కోరారు. వీరితో సీఈఓ శ్రీనివాస్, జిపిఓ రజిత, రమేష్ తదితరులు కలరు.

